www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -103 శుక్రవారం 21 జూన్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

పేపర్ లీక్స్‌ను అడ్డుకోవడంలో ప్రధాని విఫలం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ:జూన్ 20/ ప్రజావినికిడి : పేపర్ లీక్స్‌ను ప్రధాని మోదీ అడ్డుకోలేకపోతున్నారంటూ మండిపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రశార్థకంగా మారిందన్నారు.అన్ని వ్యవస్థలను బీజేపీ గుప్పిట్లో పెట్టుకుందని.. దేశంలో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు.నీట్ క్వశ్చన్ పేపర్ లీక్స్‌కు ఎవరు బాధ్యత వహిస్తారు? రాహుల్ అని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు విద్యార్థులకు న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని రాహుల్ అన్నారు.యూనివర్సిటీలో బీజేపీ వారిని నియమించడం వల్లే పేపర్ లీకులు.. సామర్థ్యం లేని వారినివైస్ ఛాన్సలర్లగా నియమిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్, యూపీలలో పేపర్ లీక్ అయ్యింది. విద్యావ్యవస్థ స్వతంత్రంగా ఉండాలి. పేపర్ లీక్ అంశం పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్షలు నిర్వహణలో విఫలమైంది. పేపర్ లీక్ చేసినవారిని కఠినంగా శిక్షించాలి" అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.కాగా, దేశవ్యాప్తంగా 'నీట్' ఆందోళనలు కొనసాగుతున్నాయి. పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని విద్యార్థి సంఘాలు ఇప్పటికే సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. నీట్ అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని సంఘాలు కోరుతున్నాయి. మరోవైపు, నీట్ అభ్యర్థులతో ఇవాళ సాయంత్రం రాహుల్ గాంధీ సమావేశం కానున్నారు.

వేలం లేకుండానే గనులివ్వాలి

సింగరేణిని కాపాడుకోవడానికి అవసరమైతే ప్రధానిని కలుస్తాం: భట్టివిక్రమార్క

బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతమని వ్యాఖ్య

బీఆర్ఎస్ నేతల తీరు దొంగే దొంగ అన్నట్లుగా ఉందని మండిపాటు

హైదరాబాద్ జూన్ 20/ ప్రజావినికిడి : తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి..ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (%మీఖ్రీశ్రీబ దీష్టఖ్ఞఅ ఎఱనీత్మీఖ్మీతీఝ%) అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు.తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు(గురువారం) మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో.

సింగరేణి ప్రైవేటీకరణకు కుట్ర

- 16 ఎంపీ సీట్లు గెలిచిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపగలిగింది: కేటీఆర్
- బీఆర్ఎస్ 16 ఎంపీ సీట్లు గెలిచి ఏం చేస్తుందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారన్న కేటీఆర్
- బీఆర్ఎస్ అత్యధిక సీట్లు గెలిస్తే కేంద్రంలో నిర్ణయాత్మక స్థానంలో ఉండేదని వెల్లడి
- బొగ్గు గనులను వేలం లేకుండా కేటాయించాలని డిమాండ్

హైదరాబాద్ జూన్ 20/ ప్రజావినికిడి : బీఆర్ఎస్ 16 ఎంపీ సీట్లు గెలిస్తే ఏం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారని... కానీ ఈరోజు ఏపీలో 16 స్థానాలు గెలిచిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపగలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 16 ఎంపీ సీట్లు వస్తే కేంద్రంలో మనం నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఈరోజు బీఆర్ఎస్‌కు లోక్ సభ స్థానాలు వస్తే కేంద్రంలో నిర్ణయాత్మక స్థానంలో ఉండేవారమన్నారు. కానీ ప్రస్తుతం తెలంగాణలో బీజేపీకి 8, కాంగ్రెస్‌కు 8 లోక్ సభ స్థానాలు ఉన్నాయని గుర్తు చేశారు.బొగ్గు గనులను వేలం పెట్టవద్దని నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి లేఖ రాశారన్నారు. కానీ ఇప్పుడు బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని కిషన్ రెడ్డి చెబితే... రేవంత్ రెడ్డి పాల్గొంటానని ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. వేలం లేకుండా సింగరేణికి గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఒడిశాలో రెండు గనులను నైవేలీ లిగ్నైట్ కంపెనీకి, గుజరాత్‌లోని గనులను అక్కడి ప్రభుత్వరంగ సంస్థలకు వేలం లేకుండా కేటాయించారని గుర్తు చేశారు. తమిళనాడులోనూ ప్రభుత్వరంగ సంస్థలకు వేలం లేకుండా కేటాయించారన్నారు.

సాధ్యమైనంత త్వరలో జాబ్ క్యాలెండర్

: మంత్రి శ్రీధర్ బాబు

2లో.

ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగ యువత ధర్నా

గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించాలని డిమాండ్

విద్యార్థుల ధర్నాపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

నీట్ పేపర్ లీకేజీ బట్టబయలు



4లో.

మాకు ముందే అందిందన్న విద్యార్థి

రూ.30 లక్షలకు కొనుగోలు చేసినట్లు సమాచారం

పోలీసుల ముందు ఒప్పుకున్నవిద్యార్థి

మరోమారు సుప్రీంలో విచారణ..అన్ని కేసులు సుప్రీంకు బదిలీ

కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ

తెలంగాణ గడ్డపై భాజపా గెలుపు ఖాయం

ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. 88 స్థానాల్లో గెలుపు

'సెల్యూట్ తెలంగాణ'లో

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా

కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం.. సత్కారం

2లో.

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు

తీర్పు వెలువరించిన జడ్జి న్యాయ్ బిందు

జూన్ 20/ ప్రజావినికిడి : ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ కేసును ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ న్యాయస్థానం ఊరట కలిగించింది. కేజ్రీవాల్ కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇవాళ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ పై రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. కేజ్రీవాల్ పిటిషన్ రౌస్ అవెన్యూ కోర్టు వెకేషన్ బెంచ్ ముందు విచారణకు వచ్చింది. వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్ చేశారు. తాజాగా, వెకేషన్ బెంచ్ న్యాయమూర్తి న్యాయ్ బిందు తీర్పును వెలువరించారు. రూ.1 లక్ష పూచీకత్తుతో కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. అయితే, పైకోర్టులో అప్పీల్ కు వెళ్ళడానికి వీలుగా బెయిల్ బాండ్ పై సంతకం చేయడానికి 48 గంటల సమయం ఇవ్వాలని ఈడీ... కోర్టును కోరింది. అయితే, న్యాయమూర్తి న్యాయ్ బిందు ఈడీ విజ్ఞప్తిని తోసిపుచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కాంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు మార్చి 21న అరెస్ట్ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో, ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్ పై బయటికి వచ్చిన కేజ్రీవాల్ ఎన్నికలు ముగిసిన అనంతరం తిరిగి తీహార్ జైలుకు వెళ్లారు. ఇప్పుడు కోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో, రేపు ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సాధ్యమైనంత త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం

: మంత్రి శ్రీధర్ బాబు

జూన్ 20/ ప్రజావినికిడి :
సాధ్యమైనంత త్వరలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గ్రూప్ 2, గ్రూప్ 3 ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు, నిరుద్యోగ యువత గురువారం ధర్నా చౌక్ వద్ద నిరసన చేబట్టారు. విద్యార్థుల ధర్నాపై మంత్రి స్పందిస్తూ, త్వరలో గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలను ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాల ఖాళీలను గుర్తించి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము చెప్పిన మాటలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు.కొందరు విద్యార్థులు, నిరుద్యోగ మిత్రులు ఈరోజు ధర్నా చేస్తున్నట్లుగా తనకు తెలిసిందని శ్రీధర్ బాబు అన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నట్లు చెప్పారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

లోక్ సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్

జూన్ 20/ ప్రజావినికిడి :
ఒడిశాలోని కటక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా గెలుపొందిన సీనియర్ పార్లమెంటేరియన్ భర్తిహరి మహతాబ్ లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు.
గత సార్వత్రిక ఎన్నికల్లో ఆయన సమీప బీజేడీ అభ్యర్థి సంత్రుప్త్ మిశ్రాపై 57 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1998 నుంచి 2019 వరకు బీజేడీ తరపున వరుసగా గెలుస్తూ వచ్చారు. ఈసారి బీజేపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అతను 2017లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును గెలుచుకున్నాడు. అతను వరుసగా 2017, 2018, 2019లో సంసద్ రత్న అవార్డును గెలుచుకున్నాడు.

నీట్ తప్పిదాలపై కాంగ్రెస్ ఆగ్రహం.. హైదరాబాద్‌లో భారీ ర్యాలీకి పిలుపు

హైదరాబాద్ జూన్ 20/ ప్రజావినికిడి :
నీట్ తప్పిదాలపై కాంగ్రెస్ శుక్రవారం ర్యాలీ నిర్వహించనున్నది. నీట్‌లో పేపర్ లీక్‌లు, అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా గాంధీ భవన్ నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ బొమ్మ వరకు కాంగ్రెస్ భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్టు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు.
ఈ ప్రదర్శనలో విద్యార్థులు, యువకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని జిల్లాల్లోనూ స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఈ నిరసనలు నిర్వహిచనున్నట్లు ఆయన వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ తప్పిదాలతోనే ఇలాంటివి జరుగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.

వేలం లేకుండానే గనులివ్వాలి

ఖమ్మంజూన్ 20/ ప్రజావినికిడి :
తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి..ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (%మీుశ్రీశ్రీబ దీష్ట్రఫ్‌అ ఎఱనితీుఝితీస్ఝు%) అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు.తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు(గురువారం) మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ మొదలు పెడుతుందని చెప్పారు. రేపు హైదరాబాద్ నగరంలో ఆక్షన్ జరగబోతుందని తెలిపారు. “బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి. దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026 కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్ర లా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చింది.తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదు” అని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.
“కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్లు సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు. కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ మీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ మీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరపున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం.రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలి” అని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

బిఆర్ఎస్ ఎంఎల్ఏ మహిపాల్‌రెడ్డి నివాసంలో ఇడి సోదాలు

హైదరాబాద్ జూన్ 20/ ప్రజావినికిడి :
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు బిఆర్ఎస్ ఎంఎల్ఏ మహిపాల్‌రెడ్డి నివాసంలో ఇడి సోదాలు ముగిశాయి. గురు వారం తెల్లవారుజామున ఇడి అధికారులు బిఆర్ఎస్ ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇంట్లో కూడా ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. ఇడి సోదాల విషయం నియోజకవర్గంలో చర్చనీయాం శమైంది. గూడెం మహిపాల్ రెడ్డి సోదరులు ఇద్దరు మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. అయితే ఎంఎల్ఏకు అక్రమ ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల మేరకు సోదాలు నిర్వహించారు. అయితే గతంలో ఎంఎల్ఏ మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి నిర్వహిస్తున్న మైనింగ్‌పై దాడులు నిర్వహించారు. ఆ దాడుల్లో ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.341 కోట్లు ప్రభుత్వానికి కట్టలేదు. ఈ మేరకు అక్రమ మైనింగ్ నిర్వహణపై కేసు నమోదు చేసిన అధికారులు మధుసూదన్‌రెడ్డిని రిమాండ్‌కు పంపారు.బెయిల్‌పై వచ్చిన మధుసూదన్‌రెడ్డి ఇతరుల బినామీల పేరుపై అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు మళ్లీ తనిఖీలు నిర్వహిం చినట్లు సమాచారం. హైదరాబాద్ లోని నిజాంపేటలో ఎంఎల్ఏ మహిపాల్ రెడ్డి అల్లుడి ఇంట్లో కూడా అధికారులు సోదాలు నిర్వహించినట్లు తెలిసింది. గతంలో లక్డారం గనుల వ్యవహారంలో వీరిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు ఆధారంగానే ఇడి సోదాలు నిర్వహిం చింది. సోదాల సమయంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుల ఇళ్ల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు మహిపాల్ రెడ్డి ఇంటికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వారిని అదుపు చేసేందుకు కేంద్ర బలగాలతో భద్రత ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మహిపాల్ రెడ్డి అల్లుడు తాజాగా రూ.3కోట్ల ఖరీదైన విలాసవంతమైన కారు కొన్నట్లు సమాచారం. కాగా, ఇటీవల మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు ఇడి దాడులు జరగడంతో ఈ అంశం నియోజకవర్గమంత టా చర్చకు దారితీసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వేధింపులకు తార్కాణం ఇడి దాడులని, తులం బంగారం కూడా పట్టుకోలేక పోయారని, కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది ఇడి తీరని బిఆర్ఎస్ ఎంఎల్ఏ మహిపాల్‌రెడ్డి ఇడి సోదాలు ముగిసినానంతరం వ్యాఖ్యానించారు.

తెలంగాణ గడ్డపై భాజపా గెలుపు ఖాయం

ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. 88 స్థానాల్లో గెలుపు'సెల్యూట్ తెలంగాణ'లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా

కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం.. సత్కారం

ర్యాలీలో అభివాదం చేస్తున్న లక్ష్మణ్, సంజయ్, కిషన్‌రెడ్డి. చిత్రంలో పాల్వాయి హరీశ్‌బాబు, రాకేశ్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,వెంకటరమణారెడ్డి, ఏవీఎన్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, ఈటల రాజేందర్, గోడం నగేష్, పాయల్ శంకర్ తదితరులు

హైదరాబాద్ జూన్ 20/ ప్రజావినికిడి :

శాసనసభ ఎన్నికలు ఎప్పుడు జరిగినా 88 మంది శాసనసభ్యులను గెలిపించుకుని.. తెలంగాణ గడ్డపై భాజపా జెండా ఎగరేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి కార్యకర్త ఈ రోజు నుంచే వచ్చే శాసనసభ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'సెల్యూట్ తెలంగాణ' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు అందరం కూడా ప్రతిజ్ఞ తీసుకుని, ఊరూరా అన్ని వర్గాల ప్రజలను సంఘటితం చేస్తూ ముందుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. భాజపా నుంచి లోక్‌సభకు పోటీ చేసిన 17 మంది అభ్యర్థుల తరపున, విజయం సాధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, భాజపా కార్యకర్తల పక్షాన తెలంగాణ ప్రజలకు వందనాలు తెలియచేస్తున్నట్లు కిషన్‌రెడ్డి అన్నారు. ఎనిమిది మంది ఎంపీల తరపున కార్యకర్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో భాజపా 36 శాతం ఓట్లను సొంతం చేసుకుందని, కార్యకర్తలు చేసిన శ్రమతో ప్రజలు ఆశీర్వదించి ఓటేశారని అన్నారు. కేంద్రమంత్రులుగా నియమితులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు.
పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో కలిసి సంఘీభావం తెలుపుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ, అర్వింద్, లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం నగేశ్, రాకేశ్‌రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, వెంకటరమణారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి

వారిని బేగంపేట విమానాశ్రయం నుంచి ర్యాలీగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తోడ్కొని వచ్చారు. వారిద్దరినీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, దళితమోర్చా నేతలు, గిరిజన మోర్చా, యువ మోర్చా, మహిళా మోర్చా నేతలు ఘనంగా సత్కరించారు. తర్వాత కేంద్ర మంత్రులు.. తమ సహచర ఎంపీలను సన్మానించారు. ర్యాలీ, సత్కార కార్యక్రమాల్లో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎంపీలు డి.కె.అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం నగేష్, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాకేశ్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పి.హరీశ్‌బాబు, రామారావు పాటిల్, పాయల్ శంకర్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ నాయకులు చింతల రామచంద్రారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, నగరానికి చెందిన భాజపా కార్పొరేటర్లు, కిషన్‌రెడ్డి భార్య కావ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు.

గోల్డెన్ టెంపుల్‌గా భాగ్యలక్ష్మి ఆలయం -సంజయ్

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేసేవరకు పోరాడుతామని ప్రకటించారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాగానే భాగ్యలక్ష్మి ఆలయాన్ని 'గోల్డెన్ టెంపుల్'గా మారుస్తామన్నారు. కార్యకర్తల కష్టార్జితం, భాగ్యలక్ష్మి అమ్మవారి దయతోనే భాజపా రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు గెలిచిందన్నారు. కార్యకర్తలతోపాటు భాజపాపై నమ్మకం ఉంచిన తెలంగాణ ప్రజలందరికీ సెల్యూట్ అని అన్నారు.

త్యాగాల పునాదులపై భాజపా -లక్ష్మణ్

త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ భాజపా అని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలను గెలిపించినందుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన కిషన్‌రెడ్డి, సంజయ్ కేంద్ర మంత్రులుగా నియమితులు కావడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రావడమే లక్ష్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. భాజపా కోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని అన్నారు. అనేక మంది కార్యకర్తల త్యాగాల ఫలితమే నేటి విజయమన్నారు.

మూడు గంటలకు పైగా ఘనంగా ర్యాలీ

కేంద్ర మంత్రులకు స్వాగతం పలికే సందర్భంగా.. ఎంపీలు, ఎమ్మెల్యేలు బేగంపేట విమానాశ్రయం నుంచి పార్టీ రాష్ట్ర కార్యాలయం వరకు మూడు గంటలకు పైగా ర్యాలీని నిర్వహించారు. కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య ర్యాలీ సాగింది. వారంతా కళాబృందాలు, డప్పులతో సందడి చేశారు. సాయంత్రం ఐదున్నర గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న కిషన్‌రెడ్డి తదితర నాయకులు.. ర్యాలీగా బయల్దేరి రాత్రి తొమ్మిది గంటలకు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అంతకుముందు కిషన్‌రెడ్డి దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేటకు వచ్చారు. రెండు రోజుల కిందటే నగరానికి చేరుకున్న బండి సంజయ్, ఈటల రాజేందర్ తదితరులు విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి అంతా కలిసి ప్రత్యేక రథంపై బేగంపేట, ప్యారడైజ్ మీదుగా ర్యాలీ కొనసాగించారు. సుమారు రెండు వేల మంది కార్యకర్తలు విమానాశ్రయంలో పాటలు, నృత్యాలు, నినాదాలతో ర్యాలీని అనుసరించారు. దారి పొడవునా కార్యకర్తలు, ప్రజలకు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్‌లు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు.దీనిపై ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సానుకూలంగా స్పందించారు.

కాలనీ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి :ఎమ్మెల్యే కేపీ.వివేకానంద...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ కు చెందిన వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని కలిసి కాలనీలో చేపట్టవలసిన భూగర్భ డ్రైనేజీ,వీధి దీపాల ఏర్పాటు వంటి పనులపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి కాలనీలో త్వరలోనే భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు పనులను చేపడతామని,గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో కాలనీలో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మనోహర్,కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్,వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు ఘన నివాళి..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని రాజీవ్ గృహకల్ప 31 డివిజన్ అధ్యక్షుడు పితాని శ్రీనివాస రావు మరియు కుమార్ రెడ్డి ఈనాడు సంస్థల అధినేత అయిన రామోజీ రావు సేవలను స్మరించుకుంటూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తెలంగాణ ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం..

WELCOME!
TOMO

ప్రజావినికిడి,(హైదరాబాద్):

రాష్ట్రప్రభుత్వ ప్రవేశ పెట్టిన కొత్త ప్రకటనల పాలసీ ద్వార ప్రభుత్వం అన్నీ అవుట్ డోర్ ఏజెన్సీలకు సమాన అవకాశాలు ఇవ్వాలి అని (టోమో) అధ్యక్షుడు సయ్యద్ ఇష్త్ తాకార్,అన్నారు. బేగంపేట్ లొ నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో హోర్డింగ్ నిర్మాణంలో భద్రత చర్యలూ తీసుకోవాలి అని సభ్యూలకు సూచించారు. కార్యదర్శి రమేష్, సంగం ఉపాధ్యక్షుడు తిరుపతిరావు, సంయుక్త కార్యదర్శి విష్ణు వర్ధన్, కోశాధికారి రవికాంత్ రెడ్డి, సభ్యులు గణేష్ పాల్గొన్నారు.ం

కేంద్ర మంత్రుల స్వాగత అభినందన సభ ...
జే కే శేఖర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ....

ZR FASHIONS
FANCY FROCKS - TOPS - LEGGINS - KIDS WEAR
PUBLIC GARMENTS
MEN'S WEAR & KIDS WEAR HOSIERY

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కేంద్ర మంత్రుల స్వాగత అభినందన సభకి అసెంబ్లీ కన్వీనర్ జే కే శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరిన కుత్బుల్లాపూర్ బీజేపీ శ్రేణులు.. జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన జిల్లా కన్వీనర్ డాఎస్ మల్లారెడ్డి..ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి లో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



ప్రజావినికిడి, (చెన్నూర్):జూన్ 20,

చెన్నూర్ నియోజకవర్గం మందమర్రి ఎంపిడిఓ కార్యాలయంలో మందమర్రి మండలంలోని 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ చెక్కులను అందజేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వివిధ శాఖల నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేయడంతో తేలంగాణ రాష్ట్రం లోని ఖజానా ఖాళీ అయింది.రాష్ట్రంలో ప్రజలకు ప్రజా పాలన అందిస్తూ నిధులను సమకూర్చే దిశగా సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు.సింగరేణి సంస్థ లో కొత్త గనులను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.సింగరేణిలో కొత్త.గనుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలి.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే విప్ నల్లాల ఓదెలు,ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు...

OPPO F23 5G
vishal mudhiraj | Hyderabad | 2024.06.19 20:31

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ...టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మేడ్చల్ మల్కాజ్గిరి మైనారిటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ డిపార్ట్మెంట్ మహమ్మద్ నిజాముద్దీన్ భాయ్ బుధవారం రాహుల్ గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని వారు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ అగ్రనేత కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ కన్వీనర్ టిపిసిసి మైనారిటీ డిపార్ట్మెంట్ సమీర్ ఖాన్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ జలీల్ ఖాన్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాచుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు
పుస్తకాలు యూనిఫామ్ పంపిణీ..

పేదల బ్రతుకులను మార్చేది విద్య ఒక్కటే... :కొలన్ హన్మంత్ రెడ్డి..

Telangana State

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పుస్తకాల మరియు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,పేదల బ్రతుకులను మార్చేది విద్య మాత్రమేనన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తెచ్చేలా ఉన్నతమైన విద్యను అభ్యసించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను అన్ని విధాల ప్రోత్సాహించేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,కొలన్ జీవన్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

మల్లంపేట్ శ్రీ విద్యాధర
పాఠశాల సీజ్....!

అక్రమ కట్టడంలో అనుమతులు లేని శ్రీ విద్యాధర పాఠశాలకు తాళం...
అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోని మున్సిపల్ అధికారులు....

SRI VIDYADHARA EDUCATION

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేటలో సుమారు 17 ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న పిల్లర్లపై దృఢత్వం కోల్పోయిన అక్రమ నిర్మాణంలో విద్యార్థుల రిస్క్ లో పెట్టేందుకు అనుమతులు ప్రైవేట్ పాఠశాల నిర్వహణపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. డీఈవో విజయ్ కుమారి ఆదేశాలతో దుండిగల్ మండలం మల్లంపేట 20వ 25వ వార్డు సాయి బాలాజీ లోని శ్రీ విద్యాధర పాఠశాలకు ఎంఈఓ వసంతకుమారి,ఎంఎల్ఓ రమేష్ తాళం వేశారు.నోటీసులు కూడా జారీ చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.దీనిపై మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. అక్రమ నిర్మాణం విషయంలో తమకు సంబంధం లేదని మున్సిపల్ అధికారులు చూసుకుంటారని ...!నిర్మాణం అనుమతులతో స్కూల్ యాజమాన్యం తగిన డాక్యుమెంట్లు అందజేయాలని చెప్పినట్లు ఎంఈఓ వసంత కుమార్ తెలిపారు. ప్రస్తుతం పాఠశాల మూసివేయాలని నోటీసులు జారీ చేసి ఆఫీస్ కు తాళం వేసినట్టు తెలిపారు. అనుమతులు లేని మరియు ప్రమాదకర అక్రమ కట్టడం పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు.ఇకపై అనుమతులు లేని అక్రమ,ప్రమాదకర నిర్మాణాలను ప్రారంభ దశలోని అరికట్టాలని అధికారులు ఇలాంటి నిర్మాణాలను ప్రోత్సహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

కొత్తపేట డివిజన్ న్యూ నాగోల్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కొత్తపేట):

గురువారం రోజు కొత్తపేట డివిజన్ న్యూ నాగోల్ కాలనీ రోడ్ నెంబర్ 1,2,3 అలాగే 9/A లో స్థానిక కాలనీ వాసులతో కలిసి డ్రైనేజ్ సమస్యలను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్ కాలనీలో డ్రైనేజ్ లైన్లు అంత మట్టి పేరుకుపోయి నిరంతరం డ్రైనేజ్ నీళ్లు రోడ్లపై పొంగి పొర్లుతున్నాయి జలమండలి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కాలనీ వాసులు కార్పొరేటర్ పవన్ కుమార్ కు తెలియజేయడంతో వారు వెంటనే అక్కడికి వెళ్లి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు,వెంటనే సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడటం జరిగింది, డ్రైనేజ్ నీళ్లు నిండి పొంగుతున్నయని కాలనీ వాసులు ఫిర్యాదులు చేస్తే వారం రోజులైనా సమస్య తీరడం లేదని తక్షణమే డివిజన్లో వున్నటువంటి డ్రైనేజీ సమస్యలపైన చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరారు, వెంటనే న్యూ నాగోల్ కాలనీలో మినీ ఎయిర్ టెక్ మిషన్ నీ పిలిపించి దగ్గరుండి డ్రైనేజీ లైన్ అంత క్లియర్ చేయించడం జరిగింది.కాలనీలలో చాలా డ్రైనేజీ కంప్లయింట్ వస్తున్నాయని వాటిని వెంటనే క్లియర్ చేసి శాశ్వత పరిష్కారం ఐయ్యేల చూడాలని జలమండలి ఇన్చార్జి అరిప్,సూపర్వైజర్ దయాకర్ కి తెలియజేశారు,వారితో పాటు కాలనీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్,నాయకులు అశ్విన్ సింగ్,వెంకట్ రెడ్డి,తోట మహేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఇమ్రాన్ ను అభినందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

ప్రజావినికిడి,(శంషాబాద్):జూన్ 20: బాలల హక్కుల కార్యకర్త డాక్టర్ ఇమ్రాన్ ను ఎమ్మెల్యే అభినందించారు. ప్రఖ్యాత బాలల కుల కార్యకర్త డాక్టర్ ఇమ్రాన్ తమ సేవల ద్వారా సమాజంలో మార్పులను తీసుకురావడం లో కృషి చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందనలు తెలియజేశారు. బాలల హక్కుల రక్షణ కోసం ఇమ్రాన్ చేసిన అచంచలమైన కృషికి అభినందిస్తూ బాల కార్మికుల నిర్మూలన బాల్యవివాహాల అడ్డుకట్ట బాలల స్నేహపూర్వక సమాజ స్థాపనకు ఆయన చేసిన ప్రాముఖ్యత గల సేవలు నిజంగా ప్రశంసానీయాలు అని అన్నారు. చిన్న వయసులోనే వారు చేపట్టిన ఈ కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్లమెంట్ మరియు చైల్డ్ లైన్ సహాయంతో 30కి పైగా బాల కార్మికులను బడిబాట పట్టించడం 28 కి పైగా బాల్య వివాలను ఆపడం వంటి చర్యలు స్ఫూర్తిదాయకమని వారు నిర్వహించిన చలో హైదరాబాద్ సభలో మరియు చిల్డ్రన్స్ పార్లమెంట్ లో వారి నాయకత్వం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పిల్లల హక్కుల పట్ల అవగాహన పెంచడం ముఖ్యమైంది 2024 జనవరి దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాలుల మేనిఫెస్టో తయారీలో వారి ప్రాతినిధ్యం ఈ విషయంలో వారి ప్రతి భద్రతను మరింత చాటి చెప్పింది వారు అందించిన సేవలను గౌరవిస్తూ అతి చిన్న వయసులో ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించడం ఒక అరుదైన గౌరవం అని అన్నారు ఈ సందర్భంగా తన భవిష్యత్తు కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నీరటి రాజు, హిరేకర్, శివాజీ, మిర్జా గౌస్,రక్షిత్, షోయబ్, శైబాజ్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్, సిద్దిపేట నుంచి తిరుపతికి రైలు సర్వీస్ నడపాలి:ఎంపి రఘునందన్

మెదక్,ప్రజావినికిడి

మెదక్, సిద్దిపేట నుంచి తిరుపతికి రైలు సర్వీస్ నడపాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను కోరారు. జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో ఎంపీ రఘునందన్ రావు గురువారం ఆయన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపి పలు అంశాలను జిఎంతో చర్చించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని జిఎంకు వినతి పత్రం అందజేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని పూర్వ మెదక్ జిల్లాలోని అనేక రైల్వే పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పూర్తి చేయాలని రఘునందన్ రావు కోరారు. పటాన్ చెరు నుంచి మెదక్, అక్కన్న పేట వరకు,సిద్దిపేట నుంచి పెద్దపల్లి వరకు రైల్వేలైన్లు పొడగించాలని, అజంతా, రాయలసీమ ఎక్స్ ప్రెస్‌లు వడియారం, అక్కన్నపేట రైల్వేస్టేషన్లలో ఆపేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అంతేగాక వడియారం, సిద్దిపేట రైల్వేస్టేషన్లలో ర్యాక్ పాయింట్లు నిర్మించాలని కూడా కోరారు. వీటితో పాటు వికారాబాద్ రైల్వేలైన్‌లోని ఏదుల్నాగుపల్లి వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, దీంతో అక్కడ ట్రాఫిక్ రద్దీని, ప్రమాదాలను నివారించవచ్చని ఎంపి సూచించారు. ఈ విషయాలపై సమీక్షించి, తక్షణ చర్యలు చేపడతామని జీఎం హామీ ఇచ్చారని తెలిపారు. తన అభ్యర్ధనలపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించినందుకు రఘునందన్ రావు ధన్యవాదాలు తెలిపారు.

నీట్ పేపర్ లీకేజీ బట్టబయలు



న్యూఢిల్లీ,జూన్ 20/ ప్రజావినికిడి :దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ ప్రవేశపరీక్ష 2024 లో అక్రమాలు జరిగినట్లు వస్తోన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు సమాచారం రాగా.. కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ దీన్ని తోసిపుచ్చింది. అయితే, పేపర్ లీక్ నిజమేనని తాజాగా బయటికొచ్చింది.ముందురోజు రాత్రే నీట్ ప్రశ్నపత్రం తమకు అందిందని బిహార్‌లో అరెస్టయిన కొందరు విద్యార్థులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసింది. ఇందులోభాగంగానే ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్‌తో పాటు ముగ్గురు నీట్ అభ్యర్థులు కూడా ఉన్నారు. వీరిలో ఓ అభ్యర్థి జూనియర్ ఇంజినీర్‌కు స్వయానా మేనల్లుడు కావడం గమనార్హం. రాజస్థాన్‌లోని కోటాలో నీట్‌కు ప్రిపేర్ అవుతున్న నాకు మామయ్య ఫోన్ చేశారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశానని, ఇంటికి రమ్మని పిలిచారు.

నీట్ పరీక్ష మే 5 తేదీకి ఒక రోజు ముందు అంటే మే 4వ తేదీ రాత్రి నా స్నేహి తులను తీసు కుని నేను మామయ్య వద్దకు వెళ్లాను. అక్కడ నాకు నీట్ ప్రశ్నపత్రం, ఆన్స ర్ షీట్ ఇచ్చారు. రాత్రంతా వాటిని మేం బట్టీపట్టాం. మరుసటి రోజు పరీక్షా కేంద్రానికి వెళ్లిన తర్వాత ప్రశ్నపత్రాన్ని చూస్తే.. ముందు రోజు మామయ్య ఇచ్చిన పేపర్‌తో పూర్తిగా మ్యాచ్ అయ్యింది' అని ఆ నీట్ అభ్యర్థి పోలీసులకు వెల్లడించాడు. ఇదే విషయాన్ని లిఖిత పూర్వకంగా రాసిచ్చాడు. దీంతో నీట్ అక్రమాల వ్యవహారం మరింత తీవ్రమైంది.

మరోవైపు, నీట్ పరీక్షలో అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై పలు హైకోర్టుల్లో జరుగుతున్న విచారణలపై అత్యున్నత న్యాయస్థానం స్టే విధించింది. అన్ని పిటిషన్లను సుప్రీంకు బదిలీ చేయాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ కోరడంతో ధర్మాసనం ఈ ఉత్తర్వులిచ్చింది. ఇదే సమయంలో నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ చేసింది. అయితే నీట్ కౌన్సెలింగ్ పక్రియను ఆపేది లేదని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై నివేదిక ఇవ్వాలని బిహార్ ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆ రాష్ట్రంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో బుధవారం కేంద్రం ఈ ఆదేశాలిచ్చింది. ప్రశ్న పత్రం లీకేజీతోపాటు మరిన్ని అక్రమాలు జరిగాయనే ఆరోపణలొచ్చాయి.

జీవన నాణ్యతను మెరుగుపరచడానికి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

- కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి..

ప్రజావినికిడి,(కేశంపేట):

ఈ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం రెండు ఎన్ డి డి రౌండ్ల ద్వారా దేశంలోని ప్రతి బిడ్డను పురుగుల రహితంగా మార్చడానికి ఈ దినోత్సవం పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల ప్లాట్ఫారమ్ల ద్వారా వారి మొత్తం ఆరోగ్యం,పోషకాహార స్థితి,విద్య మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేశంపేట్ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిత, స్థానిక ఇంచార్జ్ ఎంపీడీవో,ఎంపీఓ, ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, హాస్పటల్ సిబ్బంది, ఏఎన్ఎం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసిన కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కొత్తపేట):

గురువారం రోజు అంతర్జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శివమ్మా నగర్ కాలనీ కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో 1నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని విద్యార్థులకు మాత్రలు వేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ,1 నుంచి 19 సంవత్సరాల పిల్లలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి ఈ నులిపురుగుల నిర్మూలన మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు, పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఎటువంటి బ్యాక్టీరియాలు లాంటివి సోకకుండా ఆరోగ్యంగా దృఢంగా వుండటానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, డాక్టర్, అరవింద్,పాఠశాల హెడ్మాస్టర్ విజేందర్ రెడ్డి, పాండు రంగారెడ్డి, శ్రీనివాస్,శివామ్మ నగర్ కాలనీ అధ్యక్షుడు రవి నాయక్,ఏఎన్ఎం కృష్ణవేణి,కమల వెంకటమ్మ,అనిత తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి అధికారులతో కార్పొరేటర్ సమావేశం..

ప్రజావినికిడి,(కొత్తపేట):

గురువారంరోజు జిహెచ్ఎంసి కార్యాలయంలో డివిజన్ సమస్యలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ ని కలిసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ డివిజన్లో ఉన్నటువంటి వివిధ సమస్యలను వివరించడం జరిగింది, బాక్స్ డ్రైనేజీ పనులు మరియు రోడ్డు సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు, మరియు వర్షాకాలంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, మరియు మాన్సూన్ ఎమర్జెన్సీ టీం సభ్యులను కూడా పెంచాలని కోరారు, మరియు జలమండలి అధికారులు డ్రైనేజ్ లైన్ కోసం రోడ్ అంతా తవ్వేసి పని ఐపోగానే ప్యాచ్ వర్క్ చేయడం లేదనీ జలమండలి అధికారులతో మాట్లాడి ప్యాచ్ వర్క్ చేసేలా చూడాలని ప్రజలకు వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ ఈ కి మరియు ఏ ఈ మత్రునాయక్ కు తెలియజేశారు.

జాతీయ నులీపురుగుల దినోత్సవం..

ప్రజావినికిడి,(నాగోల్) జాతీయ నులీపురుగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం రోజు నాగోల్ డివిజన్ లోని గవర్నమెంట్ హైస్కూల్ అలాగే నువ్వులబండ ప్రైమరీ స్కూల్ లోని కార్యక్రమంకి ముఖ్య అతిథిగా హాజరైన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,19 ఏళ్లలోపు పిల్లలపై నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయి. తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారు. ఆకలి మందగించి ఒక్కోసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది.0-19 ఏళ్ల పిల్లలకు ప్రతి సంవత్సరం ఒకసారి అల్బెండజోల్ టాబ్లెట్ నీ వేసుకోవాలి...ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు ,స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి,సరస్వతి,నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

చెమ్మగిల్లిన చంద్రబాబు కళ్లు

మట్టిని ముద్దాడి అమరావతికి సాష్టాంగ వందనం చేసిన సీఎం.

-జగన్ విధ్వంస పాలనకు నాందిపడిన ప్రజావేదిక కూల్చివేత ప్రాంతం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పర్యటన ప్రారంభమైంది.

-ఐదేళ్ల పాటు వైసీపీ చేసిన నిర్లక్ష్యం అడుగడుగునా దర్శనమిస్తుండగా అమరావతి పునర్నిర్మాణమే లక్ష్యంగా, సీఎం రాజధానిలో పర్యటిస్తున్నారు.

-గతంలో చేపట్టిన నిర్మాణాలు ఆయన పరిశీలిస్తూ ముందుకెళ్తున్నారు.

అమరావతి జూన్ 20/ ప్రజావినికిడి

ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణ పనుల్ని, వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారు. ఇందులో భాగంగా తొలుత జగన్ విధ్వంసాన్ని అంచనా వేయాలనే ఉద్దేశంతో రాజధానిలో పర్యటిస్తున్నారు. ఉదయం 11:00 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి ఆయన పర్యటన ప్రారంభమైంది.

తొలుత జగన్ కక్షగట్టి కూల్చేయించిన ప్రజావేదికను చంద్రబాబు సందర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, కూల్చేసిన ప్రజావేదిక శిథిలాలలను ముఖ్యమంత్రి పరిశీలించారు. కూల్చివేతలకు చిరునామాగా నిలిచిన జగన్ ప్రభుత్వంలో, కనీసం ఆ శిథిలాలను కూడా తొలగించలేదు. చంద్రబాబు కూడా జగన్ చేసిన విధ్వంసం అందరికీ తెలియాలనే ఉద్దేశంతో, ప్రజావేదిక శిథిలాల తొలగింపు చేపట్టమని ఇటీవల తేల్చిచెప్పారు.

ప్రజావేదిక పరిశీలన అనంతరం చంద్రబాబు కరకట్ట రోడ్డు మీదుగా సీడ్ యాక్సెస్? రహదారిపైకి వెళ్లారు. దారి పొడవునా ఎక్కడా తట్ట మట్టిసిన పరిస్థితి లేకపోవడాన్ని కళ్లారా చూశారు. రాజధాని రైతుల ఆవేదనను కళ్లకు కడుతూ భూములన్నీ, జగన్ అరాచకానికి సాక్ష్యాలుగా నిలవడాన్ని గమనించారు. సీడ్ యాక్సెస్? రహదారి మీదుగా చంద్రబాబు అమరావతి శంకుస్థాపనన జరిగిన ఉద్ధండరాయునిపాలెం ప్రాంతానికి బస్సులో వెళ్లారు. అమరావతి శంకుస్థాపన ప్రాంతానికి వెళ్లిన చంద్రబాబు నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. గొప్ప సంకల్పంతో నిర్మించ తలపెట్టిన అతిరథ మహారథులను ఆహ్వానించిన చోట, ప్రస్తుతం పాడుబడిన ప్రాంతంగా మారిన పరిస్థితిని చూశారు. వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చి మట్టిన భద్రపరిచిన చోటుకు వెళ్లిన ఆయన సాష్టాంగపడి నమస్కరించారు. ఆ తర్వాత పైకి లేచి వందనం సమర్పించారు. అభివృద్ధికి చిరునామాగా నిలవాల్సిన ప్రాంతం, దారుణ పరిస్థితుల్లో ఉండటంపై తీవ్ర ఆవేదన చంద్రబాబు కళ్లలో వ్యక్తమైంది. అనంతరం శంకుస్థాపన జరిగిన చోటుకు వెళ్లి శిలాఫలకాలను పరిశీలించారు. తరువాత ప్రజా ప్రతినిధుల క్వార్టర్లను సీఎం సందర్శించారు. నిర్మాణం పూర్తైన గదులను చూసిన చంద్రబాబు, తానొస్తున్నానని ప్రత్యేక ఏర్పాట్లేం చేయలేదు కదా అని అధికారులను ప్రశ్నించారు. రాజధాని నిర్మాణ పనుల వాస్తవ పరిస్థితి తనకు తెలియాలని అన్నారు. అటువంటిదేం లేదని అధికారులు సీఎంకు వివరించారు. క్వాలిటీ మెటీరియల్ వాడటం వల్ల సరైన నిర్వహణ లేకున్నా చెక్కుచెదర లేదని ఎమ్మెల్యే కొలికపూడి తెలిపారు. బాత్రూలంతో సహా వివిధ గదుల్ని పరిశీలించారు. ప్రజా ప్రతినిధుల క్వార్టర్లు దాదాపు 80-90 శాతం మేర నిర్మాణం పూర్తయ్యాయి.

ఐకానిక్ సెక్రటేరియేట్, అసెంబ్లీల నిర్మాణ ప్రాంతాలను చంద్రబాబు పరిశీలించారు. నీట మునిగిన ఐకానిక్ సెక్రటేరియేట్, అసెంబ్లీల ప్రాంతం పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ విధ్వంసాన్ని మించిన నష్టం చేసిందని ధ్వజమెత్తారు. అదే విధంగా జడ్జీల బంగ్లాలను చంద్రబాబు పరిశీలించారు. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీస్ 77 శాతం, ఎన్జీవో హౌసింగ్ 62 శాతం, గెజిటెడ్ ఆఫీసర్ల హౌసింగ్ 60 శాతం, ఉన్నతాధికారుల బంగ్లాలు 28.50 శాతం, జడ్జీల, మంత్రుల బంగ్లాలు 27.30 శాతం పూర్తయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు.

షెడ్యూల్ ప్రకారం పర్యటన ముగించుకున్న చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించేందుకు సీఆర్డీయే కార్యాలయానికి చేరుకున్నారు. అయితే నిర్మాణం పూర్తయిన 4వ తరగతి ఉద్యోగుల భవనాలు పరిశీలించలేదని గుర్తించిన అనంతరం వాటి పరిశీలనకు మళ్లీ వెనక్కి బయలుదేరి వెళ్లారు. గ్రూప్ - డి హౌసింగ్ 75 శాతం మేర పూర్తయినట్లు అధికారులు చంద్రబాబుకు వివరించారు. దాదాపు రెండున్నర గంటల పాటు రాజధాని నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చే బాధ్యత ప్రధాని మోదీపైనా, తన పైన ఉందని చంద్రబాబు తెలిపారు. అమరావతికి ఎంత నష్టం జరిగిందనే విషయమై అంచనా వేస్తామన్నారు.

కౌరవ సభకు వెళ్తున్నాం

అదరొద్దు బెదరొద్దు

- **వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన జగన్**
- **నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం**
- **ఎంతో మంచి చేసినా ఫలితాలు ఆశ్చర్యానికి గురిచేశాయని వ్యాఖ్యలు**
- **శకుని పాచికల మాదిరి ఎన్నికల ఫలితాలు వచ్చాయని వెల్లడి**

అమరావతి జూన్ 20/ ప్రజావినికిడి

వైసీపీ అధినేత జగన్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనేక పథకాలు ఇచ్చాం, ఇంటింటికీ సంక్షేమాన్ని అందించాం... అయినా ఓడిపోయాం... ప్రజలకు వివిధ రకాల లబ్ధి చేకూర్చిన తర్వాత వచ్చిన ఫలితాలు ఆశ్చర్యానికి గురిచేశాయి... ఈ ఫలితాలు శకుని మాయా పాచికలను గుర్తుకు తెచ్చాయి.... ఈ ఎన్నికల ఫలితాలు శకుని మాయా పాచికల మాదిరిగా ఉన్నాయి.. కానీ ఆధారాలు లేకుండా ఏం మాట్లాడగలం? అని జగన్ విచారం వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో ఓడిపోయామన్న భావనను మనసులోంచి తొలగించండి... న్యాయంగా, ధర్మంగా చూస్తే మనం ఓడిపోలేదు, ప్రతి ఇంట్లోనూ మనం చేసిన మంచి ఉంది, ప్రతి ఇంటికీ మనం ధైర్యంగా వెళ్లగలం అని జగన్ స్పష్టం చేశారు. 2019తో పోల్చితే ఈ ఎన్నికల్లో వైసీపీకి 10 శాతం ఓట్లు తగ్గాయని, ఆ 10 శాతం ప్రజలు కూడా త్వరలోనే చంద్రబాబు మోసాలను గుర్తిస్తారని అన్నారు. కాలం గడిచే కొద్దీ ప్రజల్లో వైసీపీపై అభిమానం వ్యక్తమవుతుందని, 2029 నాటికి ప్రజలే రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ వైసీపీని అధికారంలోకి తెచ్చుకుంటారని జగన్ ధీమా వ్యక్తం చేశారు. “అసెంబ్లీలో మన బలం తక్కువ. కాబట్టి అసెంబ్లీలో మనం చేయగలిగింది కూడా పెద్దగా ఏమీ ఉండదు. అందుకే మనం ప్రజలకు చేరువ అవుదాం. సత్తువ కూడా ఉంది. ప్రజలకు దగ్గరయ్యేందుకు నేను మరింతగా పోరాడగలను. ప్రజాపోరాటాల్లో వైసీపీకి, ఈ జగన్ కు ఎవరూ సాటిరారు. చంద్రబాబు పాపాలు కూడా పండుతున్నాయి. ఇకపై ప్రజలకు మరింత దగ్గరయ్యే కార్యక్రమాలు చేద్దాం. రాబోయే రోజుల్లో నేను కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు వస్తాను. నష్టపోయిన ప్రతి కార్యకర్తను కలిసి ధైర్యం నింపుతాను. గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఓడిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కార్యకర్తల వద్దకు రాలేదనే మాట అనిపించుకోవద్దు. కార్యకర్తలే మన బలం. వారు కష్టాల్లోనూ మనతోనే ఉన్నారు. వైసీపీ జెండా పట్టుకున్న ప్రతి కార్యకర్తను మనం కాపాడుకోవాలి” అని జగన్ పిలుపునిచ్చారు. ఇక, రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో మనకు బలం ఉంది... నాలుగేళ్ల వరకు అవిశ్వాసం పెట్టే అవకాశం లేదు. చట్టం మనకు మద్దతుగా నిలుస్తుంది... ఈ చట్టాన్ని మార్చాలనుకున్నా కోర్టులు అందుకు అంగీకరించవు... ఎవరూ భయపడాల్సిన పనిలేదు అని జగన్ వ్యాఖ్యానించారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి... రాజీనామాలు చేయాలని బెదిరిస్తున్నారు... ఇలాంటి వారికి అండగా నిలవాలి అని పిలుపునిచ్చారు. అంతేకాదు, మన కోసం నిలబడ్డ సోషల్ మీడియా కార్యకర్తలు, వాలంటీర్లకు భరోసా ఇవ్వాలి అని జగన్ స్పష్టం చేశారు.

గ్రామీణ బాలల్లో సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తి పెంచుదాం: మంత్రి పవన్ కల్యాణ్

అమరావతి జూన్ 20/ ప్రజావినికిడి

ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ నేడు తన శాఖలపై సమీక్ష నిర్వహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ పైనా ఆయన అధికారులతో సమీక్ష చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ అండ్ టెక్నాలజీ పట్ల ఆసక్తిని పెంచుదాం... ఈ దిశగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విజన్-2047కు అనుగుణంగా భవిష్యత్ ఆవిష్కరణలను దృష్టిలో ఉంచుకుని పిల్లలను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రక్రియ వేగంగా సాగాలని మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పిల్లలకు సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలపై ఆసక్తి కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలల్లో చాలా ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను వెలికి తీసేలా భారీ సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని అన్నారు. గ్రామీణ బాలలను పూర్తిస్థాయిలో నైపుణ్యవంతులుగా తయారు చేయడమే కాకుండా, వారు శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరం అయిన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పూర్తి స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా, రాబోయే తరాల్లో సైన్స్ పట్ల ఆసక్తి ఏర్పడుతుందని వివరించారు. ఈ సమీక్ష సమావేశం సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖాపరమైన అంశాలను మంత్రి పవన్ కల్యాణ్ కు వివరించారు. రాజమండ్రి ఎస్ఆర్ఎస్సీ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్ర ప్రారంభానికి సిద్ధంగా ఉందని చెప్పారు. దీన్ని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువద్దామని మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ ప్రోత్సాహం మరువలేనిది

వర్ధంతి సందర్భంగా కృషిని స్మరించుకున్న బిఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, జూన్ 20/ ప్రజావినికిడి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ గారి వర్ధంతి (జూన్ 21) సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వారి త్యాగాలను కృషిని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కోసం సాగిన చివరి దశ పోరాటంలో, ఉద్యమ రథ సారధిగా తనను ముందు నడుపుతూ ప్రొఫెసర్ జయశంకర్ అందించిన ప్రోత్సాహం జీవితంలో మరువలేనిదని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ సాధన కోసం అనుసరించాల్సిన పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యూహాలకు తన ఉద్యమ కార్యాచరణకు ప్రొఫెసర్ జయశంకర్ ఇచ్చిన సైద్ధాంతిక నైతిక మద్దతు మహెూన్నతమైనదని కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల పాటు కొనసాగిన బిఆర్ఎస్ ప్రగతి పాలనలో ప్రొ జయశంకర్ స్ఫూర్తి ఇమిడివున్నదని, నేటి రాష్ట్ర ప్రభుత్వం అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని మరింతగా ఇనుమడిపజేసే దిశగా పాలన అందించిన నాడే మనం వారికి ఘన నివాళి అర్పించిన వారమౌతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

మరో పదిరోజులు టమంటలే!

హైదరాబాద్ జూన్ 20/ ప్రజావినికిడి

రాష్ట్రంలో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. టమాటా ధరలు కిలో వంద రూపాయలకు చేరుకున్నాయి. రైతుబజార్లలో కిలో టమాటా రూ.70కి లభిస్తుండగా, రిటైల్ మార్కెట్లలో తోపుడు బండ్లపైన కిలోకు మరో 20నుంచి30 వరకూ పెంచి కిలో టామాటా రూ.100కు విక్రయిస్తున్నారు. అది కూడా సరుకు నాణ్యత అంతంత మాత్రంగానే ఉంటోంది. వేసవిలో ఎండల ధాటికి కూరగాయల సాగు పట్ల రైతులు అంతగా మొగ్గు చూపకపోవటం, నీటివనరులు కూడా అడుగంటి పోవటంతో రాష్ట్రంలో కూరగాయ పంటల సాగు భారీగా తగ్గిపోయింది. ప్రభుత్వం కూడా కూరగాయ సాగు పంటల ప్రోత్సాహం దిశగా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేకపోయింది. ఈ పంటల సాగుకు రాయితీలు ఇచ్చి ప్రోత్సహించిన దాఖలాలు కూడా లేవని , అందుకే తాము సంప్రదాయంగా సాగు చేస్తున్న కూరగాయ పంటలనుంచి ఇతర పంటలకు మళ్లాల్సి వచ్చిందని కొందరు రైతులు చెబుతున్నారు. రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు , వరంగల్ , కరీంనగర్ , తదితర పెద్ద నగరాలకు, పట్టణాలకు పరిసరాల్లో ఉన్న గ్రామాల్లో కూరగాయల సాగును ప్రొత్సహిస్తామని చేసిన ప్రకటనలు కూడా ఆచరణ దిశగా ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయి. వాతావరణ పరిస్థితులు ఒక ఎత్తయితే , ప్రభుత్వం కూడా ఉద్యాన పంటల సాగు పట్ల పెద్దగా దృష్టి పెట్టక పోవటం కూడా రాష్ట్రంలో కూరగయ ఉత్పత్తుల సంక్షోభానికి అద్దం పడుతుందన్న విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో వేసవి అనంతరం తొలకరి వర్షాలకు సాగు చేసిన కూరగాయ తోటల పంట దిగుబడులు రావాలంటే మరో పదిరోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు. ఆకు కూరల ఉత్పత్తి కూడా మరో వారం రోజుల్లో మార్కెట్‌కు వచ్చే అవకాశాలు ఉన్నట్టు చెబుత్నున్నారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల నుంచే అధికంగా గ్రేటర్ హైదరాబాద్ నగరానికి కూరగాయలు , ఆకు కూరలు దిగుమతి అవుతున్నాయి. అయితే అక్కడ కూడా ధరల మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. టమాటా పంటకు పేరుమోసిన మదనపల్లి, కదరి, రాయచోటి, ఆదోని , ఆలూరు ,కర్నూలు తదితర ప్రాంతాల్లో పంట తగ్గటంతో మార్కెట్‌కు సరుకు రాక తగ్గిపోయింది. ఆ ప్రభావం అక్కడి లోకల్ మార్కెట్లపై కూడా పడింది. ఆయా జిల్లాలనుంచి సరుకు అరకొరగా ఇక్కడికి వస్తున్నప్పటికీ రవాణ చార్జీలు తడిసి మోపడవుతున్నాయి.

ఉడుకుతున్న ఉల్లిగడ్డ !

రాష్ట్రంలో ఉల్లిగడ్డ ధరలు కూడా భారీగా పెరిగాయి. గురువారం రైతుబజార్లలో కూరగాయల ధరలు వినియోగదారులను బెంబేలెత్తించాయి. కిలో ఉల్లిగడ్డ ధరలు రూ.30 చేరాయి. టామాటా రూ.71,వంకాయ రూ.35, బెండకాయి రూ.50, పచ్చిమిరప రూ.80, కాలిఫ్లవర్ రూ.28, కారెట్ రూ.40,బీట్‌రూట్ రూ.23, క్యాబేజి రూ.25, దొండకాయ రూ.45, ఆలుగడ్డ రూ.35, క్లస్టర్ బీన్స్ రూ.55, కంద రూ.55, కీర రూ.35, ఫ్రెంచ్ బీన్స్ రూ.175, చామగడ్డ రూ.35, ఆకు కూరలు కట్ట రూ.20 చోప్పున విక్రయించారు.

బాలకృష్ణను కలిసిన టాలీవుడ్ నిర్మాతల మండలి

టాలీవుడ్ నిర్మాతల మండలి సీనియర్ నటుడు తెలుగుదేశం పార్టీ నేత నందమూరి బాలకృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టాలీవుడ్‌కు బాలయ్య ఎంట్రీ ఇచ్చి 50 ఏళ్ళు పూర్తి చేసుకోవడంతో పాటు అసెంబ్లీ ఎన్నికలలో ఘనవిజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో నందమూరి బాలకృష్ణ హిందూపురం నుంచి పోటీచేసి ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పటికే హిందూపురం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలయ్య తాజాగా హ్యాట్రిక్‌ను అందుకున్నాడు. మరోవైపు బాలయ్య తెలుగు సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. దీంతో టాలీవుడ్ నిర్మాతల మండలి, తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో తెలుగు చలనచిత్ర నిర్మాత మండలి అధ్యక్షులు శ్రీ కె. ఎల్. దామోదర్ ప్రసాద్, కార్యదర్శి శ్రీ టి. ప్రసన్నకుమార్, ఈసీ మెంబర్ శ్రీ వి. వెంకటరమణ రెడ్డి (దిల్ రాజు), తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ వి. వెంకటరమణ రెడ్డి (దిల్ రాజు), కార్యదర్శి శ్రీ కె. ఎల్. దామోదర్ ప్రసాద్ గారు మరియు కోశాధికారి శ్రీ టి. ప్రసన్నకుమార్, తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి శ్రీ కె. అనుపం రెడ్డి, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మాదాల రవి తదితరులు ఉన్నారు.

నా పెద్ద కూతురును చూస్తుంటే

గర్వంగా ఉంది : మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి కూతురు సుస్మిత కొణిదెల నిర్మాణంలో వచ్చిన తాజా వెబ్ సిరీస్ 'పరువు' గోల్డెన్ బాక్స్ ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై సుస్మిత కొణిదెల ఈ వెబ్ సిరీస్‌ను నిర్మించగా నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య నాగబాబు కీలక పాత్రలు పోషించారు. టాలీవుడ్ హీరోయిన్ నివేదా పేతురాజ్ కొన్ని రోజుల క్రితం పోలీసులతో గొడవపడినట్లు వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆ గొడవ అంతా ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా చేసినదే. అయితే ఈ వెబ్ సిరీస్ ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో జూన్ 14 నుంచి స్ట్రీమింగ్ అవుతుంది. ఇక ఈ వెబ్ సిరీస్‌కు పాజిటివ్ టాక్ రావడంతో ఈ సిరీస్ చూసిన సినీ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా పరువు వెబ్ సిరీస్‌ను చూసిన మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పరువు చాలా పెద్ద సక్సెస్ అయింది. తెలుగు ఓటీటీలో అద్భుతమైన కంటెంట్‌ను ఇస్తున్న సుస్మిత కొణిదెలను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. నా ప్రియమైన సోదరుడు నాగబాబు అద్భుతంగా నటించారు" అని చిరు ట్వీట్ చేశారు. దీనితో పాటు ఒక చక్కటి ప్లాన్‌తో చందు బాడీ మాయం చేసి, ఆ జంట పడే తిప్పలు.. అదే విషయమై ఎమ్మెల్యే గారి పాట్లు.. చివరకి ఈ జంట తప్పించుకుందా? లేదా? అని సీజన్2లోనే చూడాలనుకుంటా అని తన ఎగ్జైట్‌మెంట్‌ను పంచుకున్నారు.

విశ్వంభర సెట్స్ లో సినిమాటోగ్రఫీ మంత్రి!

ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో మెగా ఫ్యామిలీ రెట్టించిన సంతోషంలో ఉంది. నారా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం ఒక ఎత్తైతే..చిరంజీవి సోదరుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ఉముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో మెగా ప్రేక్షకాభిమానుల ఆనందానికి అవధుల్లేవ్. ఈ సందర్భంగా ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి నూతన మంత్రివర్గానికి సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేసారు.

ఈ నేపథ్యంలో పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ శాఖ బాధ్యతల్ని కందుల దుర్గేశ్ కి అప్పగించారు. ఈ సందర్భంగా చిరంజీవి 'విశ్వంభర' సెట్స్ కి చిరంజీవి దుర్గేష్ ని ఆహ్వానించారు. దుర్గేశ్ ఆ సినిమా సెట్స్ కి వెళ్లడంతో చిరంజీవి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం భారీ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతించారు. అటుపై సాలువా కప్పి సన్మానించారు. అనంతరం చిరంజీవి, దుర్గేష్ కలిసి ఫోటోలు దిగారు. చిత్రబృందంలో కొందరు సభ్యులు అక్కడ ఉండటంతో మంత్రితో వాళ్లంతా కూడా ఫోటోలు దిగారు. అనంతరం చిరంజీవి-దుర్గేష్ కాసేపు సంభాషించారు. ఈ సందర్భంగా చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'మిత్రుడు శ్రీ కందుల దుర్గేష్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక %డ% సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా 'విశ్వంభర' సెట్స్‌కు ఆయనకు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది.

మంత్రిగా తన బాధ్యతలు నిర్వర్తించడంలో ఆయన సంపూర్ణ విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి , ఎదుర్కొంటున్న సవాళ్లను సత్వరం పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని చెప్పారు. అలాగే పర్యాటక రంగంలో అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి వున్న ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పర్యాటక స్థలాల్ని పూర్తిగా అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను, విశ్వసిస్తున్నాను' అని రాసుకొచ్చారు.

నయనతార రూట్‌లో త్రిష..

ఆర్జే బాలాజీతో కొత్త సినిమా..!

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని బ్యూటీ త్రిష మరోవైపు డైరెక్టర్ కమ్ యాక్టర్‌గా తనకంటూ ప్రత్యేక ఫాలోవర్లను సంపాదించుకున్నాడు ఆర్జే బాలాజీ. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందంటే ఎలా ఉంటుంది. అలాంటి క్రేజీ అప్‌డేట్ ఇప్పుడు నెట్టింట రౌండప్ చేస్తోంది. ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో రాబోతున్న కొత్త చిత్రం ఈ మూవీ ఫాంటసీ డివైన్ ఫిల్మ్‌గా లైన్‌లో తెరకెక్కనుంది. ఈ మూవీలో నయనతార కీలక పాత్రలో నటించింది. నయనతార పోషించిన పాత్రలో అమ్మన్ (అమ్మవారి)గా త్రిష కనిపించనుంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట. త్రిష మరోవైపు అజిత్ కుమార్ నటిస్తున్న vidaa muyarchiలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.

అద్భుతంగా అనిపిస్తుంది!

కొత్త లవ్ లైఫ్ గురించి శృతి హాసన్

చాలా మంది సెలబ్రిటీల్లానే శృతి హాసన్ కూడా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఈ భామ తన ఫాలోవర్స్ తో కల్మషం దాపరికం లేకుండా నిజాయితీగా అన్ని విషయాలను షేర్ చేస్తుంది. ఇటీవల తన గతం గురించి శ్రుతి ప్రస్థావించింది. ఇందులో తన మాజీ గురించి మాట్లాడుతోందని చాలా మందికి అర్థమైంది. శ్రుతి సోషల్ మీడియా క్యాప్షన్‌లో ఇలా రాసింది.నేను ఎన్నడూ వెనక్కి తిరిగి చూడను కానీ నేను అలా చేసినప్పుడు.. నేను ముందుకు వెళ్లి కోరుకున్నదంతా చేసినందుకు చాలా ఆనందిస్తాను అని వ్యాఖ్యానించింది. శ్రుతి ఎవరి పేరును స్పష్టంగా ప్రస్తావించనప్పటికీ.. శంతనుతో విడిపోయినా దానికి తాను కలత చెందడం లేదని.. తాను చేయాలనుకున్నవి చేశానని చెబుతోందని అర్థమైంది. చెడు కంటితో ఎవరినీ చూడొద్దని అభిమానులను కోరిన శ్రుతి.. ఎవరిని చూసి బాధపడకు.. సంతోషంగా ఉండు. అద్భుతంగా అనిపిస్తుంది! అని తన ఇన్‌స్టాలో షేర్ చేసారు. శృతి హాసన్ ఇటీవల ఆర్టిస్ట్ శంతను హజారికా నుంచి విడిపోయింది. మహమ్మారి సమయంలో డేటింగ్ ప్రారంభించిన ఈ జంట వ్యక్తిగత విభేదాల కారణంగా ఏప్రిల్ 2024లో విడిపోయారు. ఆ తర్వాత శ్రుతి ఏప్రిల్ 16న సోషల్ మీడియాల్లోకి తిరిగి రావడానికి ముందు ఏప్రిల్‌లో చాలా కాలం పాటు(మిస్సింగ్ ఇన్ యాక్షన్)కి కూడా వెళ్లింది. తిరిగి వచ్చిన తర్వాత తన బ్రేకప్ గురించి వరుస కథనాలను పోస్ట్ చేసింది. ఆ సమయంలో నా జీవితం రీ-కాన్ఫిగరింగ్ చేసే దశలో ఉందని శ్రుతి పేర్కొంది. శ్రుతి తన అనుచరులకు వారు ఎవరూ (మాజీ ప్రియులు) క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. దాదాపు నాలుగేళ్ల పాటు శాంతను హజారికాతో సహజీవనం చేసిన తర్వాత శృతి హాసన్ బంధం ముగిసింది. మూడు నెలల క్రితం ఈ జంట విడిపోయినట్టు కథనాలొచ్చాయి. తాను ఒంటరిగా ఉన్నానని, అయితే ఎవరితోను మింగిల్ అవ్వడానికి ఇంకా సిద్ధంగా లేనని తెలిపింది. గతంలో శ్రుతిహాసన్ హీరో సిద్ధార్థ్ తో డేటింగ్ చేసినా బ్రేకప్ అయింది. ఆ తర్వాత విదేశీ మైఖేల్ కోర్సలేతో ప్రేమలో పడింది. అతడితోను బ్రేకప్ అనంతరం శంతను హజారికతో డేటింగ్ చేసింది. ఇటీవలే ఈ జంట కూడా చివరికి బ్రేకప్ అయింది. సోషల్ మీడియాల్లో శ్రుతి తాజా సందేశం అభిమానుల్లో చర్చగా మారింది. తన పాత పరిచయాలు బ్రేకప్ లతో తాను కలత చెందనని శ్రుతి సందేశం ఇస్తోందా? త్వరలోనే కొత్త లవ్ లైఫ్ కి శ్రీకారం చుడుతుందా? అంటూ అభిమానుల్లో ఆసక్తి మొదలైంది.

గోపీచంద్ మలినేనితో సన్నీ డియోల్

బాలీవుడ్ స్టార్ హీరో సన్నీ డియోల్ విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నారు. మొన్నటివరకు హీరోగా ఫెయిల్యూర్స్ చూసిన ఆయన చుప్ వంటి సినిమాల్లో కీలక పాత్రలకు పరిమితం అయ్యారు. అలాంటి సన్నీ డియోల్‌కు 2023లో స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చిన సినిమా గదర్ 2. 2023లో బాలీవుడ్ బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచిన ఈ సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ అందుకుని తన రేంజ్ ఏంటో మళ్లీ చూపించారు.నాలుగు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో 100 సినిమాల దిశగా దూసుకుపోతున్న సన్నీ డియోల్ యాంగ్రీ యాక్షన్ హీరోగా అలరిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ వై రవి శంకర్, నవీన్ యెర్నేని, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్ సంయుక్తంగా, గ్రాండ్‌గా నిర్మించే స్ట్రెయిట్ హిందీ సినిమా కోసం బ్లాక్ బస్టర్ మెషిన్ గోపీచంద్ మలినేనితో చేతులు కలిపారు సన్నీ డియోల్.రవితేజతోబలుపు, క్రాక్.. బాలకృష్ణతో వీరసింహా రెడ్డి వంటి బ్లాక్ బస్టర్ సినిమాలను అందించిన దర్శకుడు గోపీచంద్ మలినేని అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన సక్సెస్ ఫుల్ స్క్రిప్ట్‌తో చిత్రాన్ని మ్యాసీవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నారు. ఇది గోపీచంద్ మలినేని మేడిన్ హిందీ మూవీ.మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో హీరోని ప్రెజెంట్ చేయనున్నారు. సౌత్ దర్శకులతో బాలీవుడ్ స్టార్ల సినిమాలపై నార్త్ ప్రేక్షకులు కూడా ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా స్టార్‌లతో హై-బడ్జెట్ సినిమాలు తీయడంలో ప్రసిద్ధి చెందాయి.రెండు నిర్మాణ సంస్థలు, డైరెక్టర్ సరైన సమయంలో సరైన మూవీతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. హై ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్ బిగ్ కాన్వాస్‌పై రూపొందనుంది. గురువారం (జూన్ 20) హైదరాబాద్‌లో కోర్ టీమ్, ప్రత్యేక అతిథులతో సినిమా గ్రాండ్‌గా లాంచ్ అయింది. దీనికి సినిమా టీమ్ అంతా హాజరైంది.మిగతా నటీనటులు, టైటిల్ గురించి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613